విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 1 | **భారతదేశం భౌగోళిక స్వరూపాలు**<br>• భారతదేశ ఉనికిని, వివిధ భూ స్వరూపాలను గూర్చిన భావనలను తెలుసుకుంటారు.<br>• ఐ.ఎస్.టి., జి.ఎమ్.టి లను అర్థంచేసుకుంటారు. 9వ తరగతిలో నేర్చుకున్న కలామండలాలను గుర్తుకు తెచ్చుకుంటారు.<br>• 9వ తరగతిలో నేర్చుకున్న భూపటలం యొక్క కదలికలు ఆధారంగా భూగర్భ నేపథ్యాన్ని అవగాహన చేసుకుంటారు.<br>• భారతదేశపు ప్రధాన భూస్వరూపాలైన హిమాలయాలు, గంగా సంధూ మైదానాలు, ద్వీకల్ప పీఠభూమి, థారణ ఎడారి తీరమైదానాలు, దీవులు మొదలగు అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారం తెలుసుకుంటారు.<br>• హిమాలయాల ప్రాముఖ్యతను సొంత మాటల్లో వ్యాఖ్యానించగల్గుతారు.<br>• గంగా సింధూ మైదానం - ద్వీపకల్ప పీఠభూమికి గల సారూప్య వ్యత్యాసాలు చెప్పగల్గడం.<br>• తూర్పు - పశ్చిమ తీరమైదానాలు వాటి మధ్య తేడాలు, పోలికలు వివరించగలరు.<br>• దీవుల పుట్టుక, వాటి స్వరూప భేదాలను అర్థం చేసుకొనెదరు. | పాఠ్యపుస్తకం,<br>ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలు<br>www. geography. com<br>మ్యాప్స్<br>చార్ట్స్<br>క్యు.ఆర్. కోడ్<br>వీడియోలు<br>పి.పి.టి.లు | • భారతదేశ ఉనికిని గ్లోబు మరియు అట్లాస్‌ల ద్వారా బోధించుట.<br>• రేఖాంశాల ఆధారంగా అట్లాస్ సహాయంతో ఐ.ఎస్.టి., జి.ఎమ్.టి. లను వివరించుట.<br>• గోండ్వానా, లారెన్షియాల గూర్చి హిమాలయాల ఆవిర్భావం, తెలుసుకోగల్గుట.<br>• హిమాలయాలలోని శ్రేణులు వాటి విశిష్టత, శ్రేణుల మధ్య వ్యత్యాసాలు, హిమాలయాల వల్ల భారతదేశానికి కలుగుతున్న మేలు వంటి అంశాలను వివరించుట. (అట్లాస్, ఉబ్బెత్తు పటాల సహాయంతో)<br>• గంగా సింధూ మైదానం, ద్వీకల్ప పీఠభూమిల భ్వూరూపం, నిర్మాణం అచటి ఖనిజ సంపదల గూర్చి మ్యాప్‌లు, చార్ట్‌లు సహాయంతో వివరించుట. | • పేజి.నెం.1 లో ఇచ్చిన క్యు.ఆర్. కోడ్ ద్వారా దీక్ష యాప్‌లో ఉనికి అనే అంశానికి చెందిన కాన్సెప్ట్‌ని నేర్చుకుంటాడు.<br>• ఐ.ఎస్.టి. జి.ఎమ్.టి. లను బట్టి పేజి. 2 లోని ఇచ్చిన టేబుల్‌ను పూర్తిచేయగల్గుతారు.<br>• ఇంటర్నెట్‌లోని జిగ్‌సా పజిల్స్ ద్వారా టాస్క్‌ని అర్థంచేసుకుంటారు. టాస్క్ పూర్తిచేయగల్గుతారు.<br>• అట్లాస్ సహాయంతో పేజి 7 లోని పట్టికను పూర్తిచేయగల్గుతారు.<br>• పేజి 9, 11లో క్యు.ఆర్. కోడ్స్ ద్వారా ద్వీపకల్ప పీఠభూమి థార్ ఎడారి, తీరమైదానాలకు సంబంధించిన వీడియోలను చూపి అవగాహన పరుచుకుంటారు. | • భారతదేశ పటంలో ప్రపంచ పఠంలో గుర్తించుట.<br>• పేజి. 3 లోని ఇండియా మ్యాప్ ద్వారా ఉనికి, వైశాల్యం (దూరం కి.మీ) సరిహద్దు దేశాలు, ఐ.ఎస్.టి. లను స్వయంగా చేయగల్గడం.<br>• పేజి 4 లోని క్యు.ఆర్. కోడ్ ద్వారా భూగర్భ నేపథ్యాన్ని విస్తృతంగా అవగాహన చేసుకుంటారు.<br>• www. ask.geography. com సమచార గ్రహణం అన్వేషణ చేయుట.<br>• యూట్యూబ్‌లోని వీడియోల సహాయంతో మరింత సమాచారం తెలుసుకొనుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | | • లక్షదీవులు, అండమాన్, నికోబార్ దీవుల పుట్టుక, నిర్మాణం, అచటి జీవజాలంపై యూట్యూబ్ వీడియోల ద్వారా వివరణాత్మక బోధన చేయుట. | • దీక్షయాప్‌లోని వీడియోల ద్వారా తరగతి గదిలో బోధించిన గంగా సింధూ మైదానం, ద్వీకల్ప పీఠభూమి, తీరమైదానాలు మధ్య పోలికలు బేధాలను తమ సొంత మాటల్లో వివరించగలరు.<br>• తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను పేజి. 12లో ఇచ్చిన క్యు.ఆర్.కోడ్ వీడియోతో సరిపోల్చుకుని విశ్లేషించగల్గుతారు. | • మరింత విషయ గ్రాహణంకై http// www.animal planet.co.uk లో అన్వేషించుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 1,2 | **2. అభివృద్ధి భావనలు**<br>• ఈ పాఠ్యాంశం ద్వారా ప్రజల ఆకాంక్షలు అంటే ఏమిటో తెలుసుకుంటారు.<br>• అభివృద్ధి అంటే ఏమిటో అవగాహ చేసుకుంటారు.<br>• అభివృద్ధికి, ఆకాంక్షలకు మధ్య సంబంధాలను అర్థం చేసుకుంటారు.<br>• ఆదాయానికి, అభివృద్ధికి గల అవినాభావ సంబంధాలను అవగాహన చేసుకుని, సొంతంగా తిరిగి విశ్లేషిస్తారు.<br>• వేర్వేరు రాష్ట్రాలు, దేశాలను ఏ విధంగా పోల్చగల్గుతున్నారో అర్థం చేసుకుంటారు.<br>• తలసరి ఆదాయం అంటే ఏమిటో తెలుసుకుని తలసరి ఆదాయానికి అభివృద్ధికి గల సంబంధాన్ని వ్యాఖ్యానిస్తారు.<br>• యు.ఎన్.డి.పి. ప్రపంచ బ్యాంక్‌లు ఇచ్చిన అభివృద్ధి సూచికలను తెలుసుకుని అసలైన అభివృద్ధి అంటే సొంతగా విశ్లేషిస్తారు.<br>• పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, బీహార్‌లలో హిమాచల్ ప్రదేశ్ పురోభివృద్ధిని అవగాహన చేసుకుని వ్యాఖ్యానిస్తారు. | పాఠ్యపుస్తకం,<br>చార్ట్స్<br>బార్‌గ్రాఫ్స్<br>టేబుల్స్<br>www.<br>weebly.com<br>News papers clippings<br>దీక్షా యాప్<br>వీడియోలు | • ప్రజల ఆకాంక్షలు అంటే ఏమిటో పిక్చర్స్, చిన్న చిన్న ప్రశ్నలను అడగడం ద్వారా జవాబులు రాబట్టెదరు.<br>• అసలు అభివృద్ధి అంటే ఏమిటో తెలియజేయడానికి కుడంకుళం ప్రాజెక్టు, ఆఫ్రికాలోని ఐవరీకోస్ట్ ఉదంతాలను ఉటంకిస్తూ నిజమైన అభివృద్ధి అంటే ఏమిటో వివరించుట.<br>• ఒక్కొక్కరికి వేర్వేరు అభివృద్ధి లక్ష్యాలు ఎందుకు వుంటాయో తెలిపి ఆదాయానికి, అభివృద్ధికి మధ్య సంబంధాన్ని తెలియజేస్తారు.<br>• వేరు వేరు రాష్ట్రాలు, దేశాలను పోల్చడానికి సగటు ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతోందని వివరిస్తారు.<br>• దీనికై జాతీయాదాన్ని తలసరి ఆదాయాన్ని గణిస్తారని తెలియజేస్తారు. | • పేజి.14, 15 లోని పట్టికను సొంతంగా పూరించగల్గుతారు.<br>• పేజి. 16 లోని క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా కుడంకుళం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజాందోళనలకు గల కారణాలను తెలుసుకుంటారు.<br>• పేజి.18 లోని పట్టికకు జవాబులు సొంత మాటల్లో రాయుదురు.<br>• పేజి. 19 లోని పూర్తిచేస్తారు. 21వ పేజిలోని పట్టిక ద్వారా శిశుమరణాలు అక్షరాస్యతా శాతాలను వివరించగల్గుతారు.<br>• పేజి.23 లోని పట్టిక ద్వారా మానవాభివృద్ధి అనే భావను పోల్చిచూడటం ద్వారా అవగాహన చేసుకుంటారు. వరల్డ్‌బ్యాంక్ కంటే యు.ఎన్.డి.పి. వర్గీకరణ మేలైనదని గ్రహిస్తారు. | • www.<br>weebly.com<br>మరియు<br>gurudevobhava.com<br>వంటి website ద్వారా మరింత సమాచారాన్ని తెలుసుకొనగల్గుతారు.<br>• పేజి 17 లోని 2వ పేరాని చదివి వాటిని వ్యాఖ్యనిస్తారు.<br>• క్యు.ఆర్. కోడ్ పేజి 23 మరియు ప్రపంచ పటాల ద్వారా హెచ్.డి.ఐ. ని అంచనా వేయగల్గుతారు.<br>• మానవాభివృద్ధికి తలసరి ఆదాయంతోపాటు విద్య ఆరోగ్య సూచికలు కూడా ప్రధానమని గ్రహించి ఇతరులకు వివరిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | | • ఆర్థికాభివృద్ధికి, మానవాభివృద్ధికి తేడాలను తెలిపి భారతదేశపు ప్రస్తుత అభివృద్ధి స్థానాన్ని పేజి. 23లోని పట్టిక ఆధారంగా ఇతర దేశాలతో పోల్చి వివరిస్తారు.<br>• పంజాబ్, హెచ్.పి. కంటే ఆదాయపరంగా ఎక్కువైనప్పటికి మానవాభివృద్ధిలో వెనుకబడటానికి గల కారణాలను సహేతుకంగా వివరిస్తారు. విద్య విప్లవం ద్వారా హెచ్.పి. సాధించిన పురోగతిని విశ్లేషిస్తారు. | • హిమాచల్ ప్రదేశ్‌లోని విద్యావిప్లవం, లింగ వివక్ష తక్కువగా వుండటం, బాలికా విద్యను ప్రోత్సహించటం ద్వారా ఆ రాష్ట్రం మానవాభివృద్ధిలో మెరుగైన స్థానంలో నిలించిందని గ్రహిస్తారు. | |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 2 | **3. ఉత్పత్తి ఉపాధి**<br>• ఈ పాఠ్యాంశం ద్వారా ఆర్థిక వ్యవస్థలోని 3 రంగాలను గూర్చి తెలుసుకుంటారు.<br>• స్థూల దేశీయోత్పత్తి అంటే ఏమిటో దాన్ని ఎలా అంచనా వేస్తారో నేర్చుకుంటారు.<br>• స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా కాలానుగుణంగా ఎలా మార్పు చెందిందో విశ్లేషిస్తారు.<br>• భారతదేశంలోని పని పరిస్థితులు వాటిలో వచ్చిన మార్పులను పట్టికల ద్వారా సవివరింగా ఉదహరించగలుగుతారు.<br>• 3 రంగాలలో ఉపాధి, స్థూలదేశీయోత్పత్తుల వాటాలను పై గ్రాఫ్‌ల రూపంలో విశ్లేషిస్తారు.<br>• వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు అంటే ఏమిటో కేస్ స్టడీ రూపంలో వివరించగల్గుతారు. | పాఠ్యపుస్తకం,<br>ఎస్‌సిఇఆర్‌టి పుస్తకాలు<br>గ్రాఫ్స్<br>పైచార్ట్స్<br>పి.పి.టి.లు<br>క్యు. ఆర్. కోడ్<br>వీడియోలు<br>గూగుల్ ఇమేజెస్<br>www. weebly.com<br>News papers clippings<br>దీక్షా యాప్ వీడియోలు | • భారత ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ పారిశ్రామిక, సేవా రంగాలు అనే 3 రంగాలు. విభజించబడిందంటే అంశాన్ని పట్టికలు, పిక్చర్స్ రూపంలో వివరిస్తారు.<br>• స్థూల దేశీయోత్పత్తి అనే భావను మాధ్యమిక, అంతిమ వస్తువులను ఉదాహణగా తీసుకుని విశదీరకరిస్తారు.<br>• కాలానుగుణంగా వివిధ రంగాల్లో వచ్చిన మార్పులను బార్ గ్రాఫ్స్, టేబుల్స్ రూపంలో అవగాహన కలిగించెదరు.<br>• భారతదేశంలో ఉపాధి పని పరిస్థితుల గూర్చి టేబుల్స్ సహాయంతో వివరిస్తారు.<br>• ఉపాధి, జి.డి.పిల వాటాలను పై గ్రాఫ్ రూపంలో వివరిస్తూ విద్యార్థుల నుండి సమాధానాలు అడిగి తెలుసుకుంటారు.<br>• వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు అనే కాన్సెప్ట్ నరసింహా రాజేశ్వరి అనే పాత్రల ద్వారా వివరిస్తారు.<br>• ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తారు. | • పేజి 28, 29 లలోని పట్టికలను పూరించడం ద్వారా ఆర్థిక వ్యవస్థలోని రంగాలను 3గా వర్గీకరిస్తారు.<br>• పేజి 31లోని బాక్స్ ఐటెమ్ ద్వారా ఉత్పత్తిలో మాధ్యమిక, అంతిమ వస్తువుల మధ్య భేదాన్ని తెలుసుకుని అంతిమ వస్తుసేవల విలువ ద్వారా జి.డి.పి. ని లెక్కిస్తారని అంచనాకు వస్తారు.<br>• పేజి 34 ద్వారా సేవలలో రకాలు, జి.డి.పి. లో వాటి వాటాలను శాతాలలో వర్గీకరిస్తారు.<br>• పేజి 35 లోని టేబుల్ ద్వారా పని పరిస్థితులను అవగాహన చేసుకొనెదరు.<br>• వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలను అర్థంచేసుకుని వ్యవస్థీకృత రంగాలలో వృత్తి భద్రత, మెరుగైన జీవనోపాధి వుంటుందని గ్రహిస్తాడు.<br>• సమకాలీన కాలంలో ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడానికి ఎమ్.ఎన్.ఆర్.ఇ.జి.ఎ., చేయూత వంటి పథకాలను అమలు చేస్తున్నాయని అర్థం చేసుకుంటారు. | • పేజి 30 క్యు.ఆర్. కోడ్ ద్వారా జి.డి.పి.కి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అన్వేషిస్తారు.<br>• పేజి 32 టేబుల్‌ను పూరించి జి.డి.పి. పెరుగుదలరేటును గణిస్తారు.<br>• పేజి 36, 37పై గ్రాఫ్‌ల ద్వారా క్రింది టేబుల్‌ను పూరిస్తారు.<br>• 1972-73ల నాటి వ్యవస్థలలో వచ్చిన అభివృద్ధిని తెలుసుకుంటారు.<br>• పేజి 40లోని టేబుల్ ద్వారా వివిధ రంగాల పాత్రను తెలుసుకుంటాడు.<br>• క్యు.ఆర్.కోడ్ వీడియో పేజి 40, ద్వారా వ్యవస్థీకృత రంగంలో అవకాశాలు ఎలా పెంచగలమో ఊహిస్తాడు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 5, 6 | **4. భారతదేశ శీతోష్ణస్థితి**<br>• శీతోష్ణస్థితి, వాతావరణం అనే అంశాలను అవగాహన చేసుకుంటారు.<br>• క్లైమోగ్రాఫ్‌ల గురించి తెలుసుకుంటారు.<br>• శీతోష్ణస్థితి, వాతావరణంలను ప్రభావితం చేసే అంశాలను గూర్చి తెలుసుకుంటారు.<br>• భారతదేశ కాలాల గురించి మరియు వాటి ప్రభావాల గురించి నేర్చుకుంటారు.<br>• భూగోళం వేడెక్కడం వలన శీతోష్ణస్థితిలో కలుగుతున్న మార్పులను గ్రహిస్తాడు.<br>• ఎ.జి.డబ్ల్యు. కి ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న ప్రకృతి విపత్తులకు మధ్య సంబంధాలను తెలుసుకంటారు.<br>• శీతోష్ణస్థితి మార్పుల ప్రభావం భారతదేశంపై ఎలా వున్నదో వివరించగలుగతారు. | పాఠ్యపుస్తకం, ఎస్‌సిఇఆర్‌టి పుస్తకాలు<br>www. geography.com<br>https// www. youtube.com watch? V= Z7 pXiXu Bibu youtube.com / watch? V=gAM PjyoY 34s | • శీతోష్ణస్థితి అనగా కొన్ని సంవత్సరాల సరాసరి వాతావరణ స్థితి అని, వాతావరణం అంటే తాత్కాలికంగా వాతావరణంలో జరిగే మార్పులని అవగాహన చెందుతారు.<br>• శీతోష్ణస్థితిలో అనేక అంశాలుంటాయని వాటిలో వర్షపాతం, ఉష్ణోగ్రతలను క్లైమోగ్రాఫ్‌ల ద్వారా సూచిస్తారని అవగాహన చేసుకుంటారు.<br>• అక్షాంశ, భూమికి, నీటికి గల సంబంధం, భౌగోళిక స్వరూపం, ఉపరితల గాలి ప్రసరణలు శీతోష్ణస్థితిని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించ గల్గుతారు. (వీడియోలు & పి.పిటి.)<br>• శీతాకాలం, వేసవికాలం, తిరోగమన ఋతుపనాలు ఏ విధంగా మరల మరల సంభవిస్తున్నాయో అవగాహన చేసుకుంటారు.<br>• భూగోళం ఎందుకు వేడెక్కుతున్నదో దానికి మానవుడు ఏ విధంగా కారణమవుతున్నాడో కారణాలు తెలుసుకుంటారు.<br>• ఎ.జి.డబ్ల్యు. ప్రభావం మన నిజ జీవితాలపై ఎలా పడుతుందో ప్రత్యక్ష అనుభవం చెందుతారు. | • పేజి 44 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా శీతోష్ణస్థితి, వాతావరణాల గూర్చి తెలుసుకుంటారు.<br>• పేజి 46లోని టేబుల్‌ను దాని కింది ప్రశ్నలను పూరించగల్గుతారు.<br>• పేజి 48లోని ఇన్‌బాక్స్ ప్రశ్నలకు జవాబులు రాయగలుగుతాడు.<br>• పేజి 52 లోని ఇండియా మ్యాప్, టేబుల్స్ ద్వారా విషయావగాహన చేసుకొని వివరించగల్గుతాడు.<br>• భూగోళం వేడెక్కడానికి ఎ.జి.డబ్ల్యు మధ్య గల సంబంధాలను సొంతంగా వివరించగల్గుతారు.<br>• ఎ.జి.డబ్ల్యు. ప్రభావాన్ని ప్రస్తుత పరిస్థితులకు అన్వయించగల్గుతారు. | • పేజి 45, 46 లలోని బార్‌గ్రాఫ్‌లను నేర్చుకొనుట.<br>• www. geography. com వెబ్‌సైట్ ద్వారా శీతోష్ణస్థితి, ప్రభావిత అంశాల గురించి వీడియోల ద్వారా తెలుసుకొనుట.<br>• అల్పపీడనం, వాయుగుండం, ఉపరితల ఆవర్తన వంటి అంశాలకు సంబంధించిన వీడియోలు చూసి అవగాహన పెంచుకుంటారు.<br>• యూట్యూబ్ లింక్స్ ద్వారా మరింత సమాచారాన్ని గ్రహిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 6, 7 | **5. భారతదేశ నదులు, నీటి వనరులు**<br>• భారతదేశ నదీ వ్యవస్థ హిమాలయ, ద్వీపకల్ప నదీ వ్యవస్థగా విభజింపబడి ఉన్నవని తెలుసుకుంటారు.<br>• జీవన నదులైన గంగా, సింధూ బ్రహ్మపుత్ర వాటి ఉపనదుల గూర్చి అవగాహన పొందుతారు.<br>• 7వ తరగతిలో నేర్చుకున్న 'జలచక్రం' అనే అంశం ద్వారా అంతర్గత, బాహ్య ప్రవాహాలను అర్థం చేసుకుంటారు.<br>• "హివారే బజార్" గ్రామాన్ని ఒక ఉదాహరణగా తీసుకుని నీటిని హేతుబద్ధంగా, సమ వినియోగం ఎలా చేసుకోవాలో తెలుసుకుంటారు.<br>• నీరు అనేది ఉమ్మడి వనరు అని దానిని సమ వినియోగం ఎలా చేసుకోవాలో నేర్చుకుంటారు. | Physical Maps<br>Textbook<br>NCERT Textbooks<br>Aksharam Educations<br>www. geography. com<br>Guru devobhava. com | • భారతీయ నదీ వ్యవస్థలోని రకాలు, హిమాలయ, ద్వీపకల్ప నదులు వాట ఉపనదీ వ్యవస్థల గూర్చి విషయావగాహన పొందుతారు.<br>• హిమాలయ నదులకు, ద్వీపకల్ప నదుల మధ్య వ్యత్యాసాలను గుర్తిస్తారు,<br>• అంతర్గత, బాహ్య ప్రవాహాలకు సంబంధించిన విషయ జ్ఞానం పొందుతారు.<br>• "హివారే బజార్" ఉదంతంను అవగాహన చేసుకొని నీటిని హేతుబద్ధంగా, సమవినియోగం ఎలా చేసుకోవాలో చర్చిస్తారు.<br>• నీరు ఒక ఉమ్మడి వనరు అని ముఖ్యంగా భూగర్భ జల వనరులకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవని తెలుసుకుని దానిపై చర్చిస్తారు. | • పేజి 59, 60 లోని క్యు.ఆర్.కోడ్ ద్వారా దీక్షాయాప్‌లో వీడియోని వీక్షించుట.<br>• పేజి 59 లో ఇంటెక్స్ట్ క్వశ్చన్స్‌ని అట్లాస్ సహాయంతో జవాబులు రాయగల్గుట.<br>• బాహ్య ప్రవాహాలలోని నీటిని ఏ ఏ రంగాలలో వినియోగిస్తున్నారో పేజి చదివి వ్యాఖ్యానిస్తారు.<br>• హివారే బజార్‌కి సంబంధించిన యూట్యూబ్ వీడియో http://bit.ly/koth LI ద్వారా భూగర్భ జల మట్టాన్ని ఎలా పెంచవచ్చునో ప్రత్యక్షంగా నేర్చుకుంటారు. | • వాటర్‌షెడ్ పథకానికి సంబంధించిన సమాచారాన్ని పేజి 61 లోని క్యు.ఆర్.కోడ్ ద్వారా గ్రహిస్తారు.<br>• Aksharam Education Channel ద్వారా మరింత సమాచారాన్ని సేకరిస్తారు.<br>• పేజి 59 లోని ప్రశ్నలకు తమ సొంత మాటలలో జవాబులు రాయగల్గుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 8 | **6. ప్రజలు**<br>• జన గణన ఎప్పటి నుండి ప్రారంభమైనదో తెలుసుకుంటారు.<br>• జనగణన ద్వారా ఏ ఏ అంశాలను తెలుసుకోవచ్చునో అవగాహన చేసుకుంటారు.<br>• జనసాంద్రత అనే అంశాన్ని తెలుసుకుని ఏ ఏ ప్రాంతాల్లో జనసాంద్రత తక్కువగా ఉందో దానికి కారణాలు చెప్పగల్గుతారు. | Textbook<br>Thematic Maps<br>Bar Graphs<br>Maps<br>www. geography. com website<br>Charts<br>Tables<br>Maps | • పేజి 71 లోని మ్యాప్‌ని ఉదహరిస్తూ జనాభా అనే అంశాన్ని బోధించుట.<br>• భారతదేశంలో జనగణన 1872 మొదటగా జరిగినా 1881 నుండి సంపూర్ణ జనగణన జరిగినదని క్యు.ఆర్. కోడ్ పేజి 72 ద్వారా వివరించుట.<br>• పేజి. 74 లోని Thematic Maps ద్వారా స్త్రీ, పురుష జనాభా వర్గాల వారీగా విభజించి వివరించెదరు.<br>• పేజి 75 లోని బార్‌గ్రాఫ్ మరియు టేబుల్స్ ద్వారా లింగ నిష్పత్తి అనే అంశాన్ని తెలుసుకుని అవగాహన చేసుకొందురు.<br>• అక్షరాస్యతా శాతం అనగా ఏమిటి? అక్షరాస్యతా శాతం పెరుగుదల ఏ విధంగా క్రమేణా పెరుగుచున్నదో టేబుల్స్ ద్వారా చర్చిస్తారు.<br>• జనాభా మార్పు అంటే ఏమిటి? అది ఎలా జరుగుతున్నదో, దానికి అభివృద్ధికి గల సంబంధ కారకాలను అన్వేషిస్తారు. విశ్లేషిస్తారు.<br>• జనసాంద్రత ఒక్కో ప్రాంతంలో వేర్వేరుగా ఉండటానికి గల కారణాలను తెలుసుకుని చర్చిస్తారు. | • పేజి 71 లో మ్యాప్ ద్వారా జనాభాను బట్టి దేశం వైశాల్యం ఉండవలసి వస్తే ప్రపంచ మ్యాప్ రూపం ఎలా ఉంటుందో అవగాహన చేసుకుంటారు.<br>• దేశ జనాభా ప్రధానంగా<br>1. పిల్లలు<br>2. పనిచేసే వయస్సు<br>3. వృద్ధులుగా విభజించ వచ్చుని గ్రహిస్తారు.<br>• లింగనిష్పత్తి ఆయా రాష్ట్రాలలో ఎలా ఉన్నదో చర్చిస్తారు.<br>• పేజి 76, 77 లలోని ప్రశ్నలకు తమ సొంత మాటలలో చెప్పగలుగుతారు.<br>• పేజి 78 లోని బార్ గ్రాఫ్‌ని సొంతంగా జవాబు రాయగల్గుతారు.<br>• అరుణాచల్ ప్రదేశ్ లాంటి కొండ ప్రాంతాల్లో తక్కువ జనసాంద్రత, బీహార్‌లాంటి రాష్ట్రాల్లో ఎక్కువ జనసాంద్రత ఉండటానికి కారణాలు చెప్పగలుగుతారు. | • పేజి 72, 73 లోని టాస్క్‌ని పూర్తిచేయుట.<br>• పేజి 74లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా జనగణన, జనాభాకు సంబంధించిన మరింత సమాచారాన్ని సేకరించుట.<br>• లింగనిష్పత్తికి, అభివృద్ధికి ఏవిధమైన సంబంధం కలవో వ్యాఖ్యానిస్తారు.<br>• పేజి 81 క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా మరింత సమాచారాన్ని సేకరిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 8, 9 | **7. ప్రజలు నివాస ప్రాంతాలు**<br>• నివాసప్రాంతం అంటే ఏమిటో తెలుసుకుంటారు?<br>• నివాస ప్రాంతాలు ఎలా ఏర్పడ్డాయో, పట్టణాలు వ్యవసాయ వృద్ధి జరిగిన తీరు అవగాహన చేసుకుంటారు.<br>• ఎటువంటి ప్రదేశాలు నివాస యోగ్యాలుగా మారాయో తెలుసుకుంటారు.<br>• పట్టణీకరణ, వాటి స్థాయిలను అర్థం చేసుకుంటారు.<br>• విమానాశ్రయ నగరాలు అంటే ఏమిటో తెలుసుకుంటారు.<br>• పట్టణీకరణ సమస్యలను చర్చిస్తారు. | Textbook<br>Vedios<br>Pictures<br>Images<br>Youtube links<br>Tables | • పేజి 87 లోని పిక్చర్స్ మరియు యూట్యూబ్ వీడియోల ద్వారా వివిధ నివాస ప్రాంతాలను చూపించెదరు.<br>• ఇంటర్నెట్‌లోని ఇమేజెస్ మరియు పిక్చర్స్ ద్వారా నివాస ప్రాంతాలు ఎలా ఏర్పడ్డాయో తెలియజేస్తారు.<br>• ప్రదేశం, పరిస్థితి, ఆ ప్రదేశం యొక్క చరిత్ర అనే అంశాలను వివరించటం ద్వారా అవగాహన చేసుకుంటారు.<br>• పట్టణీకరణ ఎలా వృద్ధిచెందిందో జనాభా ఆధారంగా వర్గీకరించి చెబుతారు. (పిక్చర్స్ మరియు ఇమేజెస్ ద్వారా)<br>• పిక్చర్స్ చూపించడం ద్వారా విమానాశ్రయ నగరాలను వివరిస్తారు.<br>• విమానశ్రయ నగరాలకు ఉదాహరణ ఇస్తారు.<br>• వీడియోస్ ద్వారా పట్టణీకరణ సమస్యలు, స్లమ్ ఏరియాస్ మురికివాడల పెరుగుదల, కాలుష్యం, వసతి సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకుందురు. | • పేజి 88 లోని క్షేత్ర పనిని చేసెదరు. జవాబులను సేకరిస్తారు.<br>• పేజి 89 లోని టేబుల్స్‌లో సంచార జీవనం, స్థిర జీవన విధానాల మధ్య పోలికలు, తేడాలు రాయగలరు.<br>• పేజి 93 లోని విశాఖపట్నం జనాభా మార్పుకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు వ్రాయు గలుగుతారు.<br>• మెగాసిటీలు, మెట్రోపాలిటన్ సిటీల మధ్య బేధాలను తెలుపుతారు.<br>• విమానాశ్రయ నగరాల లిస్ట్ తయారు చేయుదురు. వాటి చిత్రాలను కలెక్ట్‌చేస్తారు.<br>• పేజి 99 లోని బాక్స్ ఐటెమ్ బరంపురంని ఉదా: తీసుకుని పట్టణీకరణ సమస్యలను అవగాహన చేసుకుంటారు. | • పేజి 92 లోని క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా నివాస ప్రాంతాలకు సంబంధించిన మరింత సమాచారాన్ని సేకరిస్తారు.<br>• పేజి 97 లోని ప్రశ్నలకు జవాబులు దీక్షాయాప్ వీడియో ద్వారా సేకరిస్తారు.<br>• పేజి 100 లోని ప్రశ్నలకు జవాబులు ఇంటర్నెట్ సహాయంతో తెలుసుకుంటారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 9 | **8. ప్రజలు వలసలు**<br>• వలస వెళ్ళడం అనే పదానికి నిర్వచనం తెలుసుకుంటారు.<br>• ప్రజలు వలసలు వెళ్ళడానికి కారణాలను తెలుసుకుంటారు.<br>• వలసల్లోని రకాలను తెలుసుకుని వాటిని వర్గీకరిస్తారు.<br>• వలస వెళ్ళిన వారి జీవనశైలిపై తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తారు.<br>• అంతర్జాతీయ వలస అంటే ఏమిటో అవగాహన చేసుకుంటారు. | Textbook<br>Diksha App Vedios<br>Tables<br>Bar Graphs<br>Maps<br>Pictures | • రామయ్య అనే ఒక పాత్ర ద్వారా వలస వెళ్ళడం అంటే ఏమిటో నిర్వచనం ద్వారా తెలియపరుస్తారు.<br>• జన్మస్థానానికి – వలస వెళ్ళడానిక తేడా గ్రహిస్తారు.<br>• ప్రజలు వలస వెళ్ళడానికి, ముఖ్యంగా స్త్రీలు, విద్యార్థులు, కూలీలు, విద్యావంతులు వలస వెళ్ళడానికి కారణాలను చర్చిస్తారు.<br>• వలసల్లోని రకాలను గ్రామాల నుండి పట్టణాలకు, పట్టణాల నుండి ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు ప్రజలు వలస వెళ్ళడాన్ని విశ్లేషిస్తారు.<br>• వలస ప్రాంతాలలోని ప్రజల జీవన విధానాన్ని వారి ఇబ్బందులను తమ ప్రాంతాలలోని ఇటుక బట్టీ వలస కూలీల పరస్థితులతో పోల్చి వివరిస్తారు.<br>• అంతర్జాతీయ వలసలు అంటే తెలుసుకుని దాదాపు 20 కోట్ల మంది విదేశాలకు వలస వెళ్తున్నారనే విషయాన్ని తెలుసుకుంటారు. వీరి రక్షణకై వలసల చట్టం 1983 కలదని తెలుసుకుంటారు. | • వలస – నిర్వచనాన్ని అర్థం చేసుకొనుట పేజి 102 లో టేబుల్ పూర్తిచేస్తారు.<br>• పేజి 106 లో క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా In text ప్రశ్నకు పోలికలు, తేడాలు పేర్కొంటారు.<br>• పేజి 107 బార్‌గ్రాఫ్ ద్వారా 1961–2011 మధ్య పట్టణ జనాభా పెరుగుదల ఏ విధంగా పెరిగిందో గ్రహిస్తారు.<br>• పేజి 108, 109 లలోని ప్రశ్నలకు జవాబులు ఊహించి రాయగల్గుతారు.<br>• అంతర్జాతీయ వలసలు ఏ దేశాలకు ఎక్కువగా జరుగుతున్నాయో పట్టిక తయారుచేస్తారు. | • పేజి 104, 105 లలోని మ్యాప్‌లను స్టడీ చేసి అర్థం చేసుకుంటారు.<br>• పేజి 113 లోని బాక్స్ ఐటెమ్ “రూపాయి బలహీనపడటంతో కేరళకి వస్తున్న డబ్బు అంశాన్ని తెలుసుకోవడానికి గూగుల్‌లో అన్వేషిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 12 | **9. రాంపురం గ్రామ ఆర్థిక వ్యవస్థ**<br>• గ్రామ ఆర్థిక వ్యవస్థపై అవగాహన పొందుట.<br>• భూమి ఇతర సహజ వనరులు గ్రామ ఆర్థిక వ్యవస్థకు పునాదులు అని గ్రహిస్తారు.<br>• భూ పంపిణీలో ఉన్న అసమానతలను అర్థం చేసుకుంటారు.<br>• ఉత్పత్తి కారకాలైన భూమి, శ్రమ, పెట్టుబడి మొదలైన వాటి గురించి చర్చిస్తారు.<br>• గ్రామంలోని వ్యవసాయేతర చిన్నతరహా వస్తువు తయారీ గురించి తెలుసుకుంటారు. | Textbook<br>Tables<br>Diksha Vedios<br>Pictures<br>Bar Graphs | • రాంపురం అనే గ్రామం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తి కార్యకలాపాలను వివరిస్తారు.<br>• గ్రామాలకు వ్యవసాయమే ప్రధాన జీవనోపాధి కనుక ఆ నేల స్వభావం, భూ పంపిణీ విధానాలను తమ గ్రామాలతో పోల్చి చూసుకుంటారు.<br>• భూ పంపిణీలో చాలా అసమానతలు ఉన్నట్లు గ్రహిస్తారు. కొద్ది మందికి ఎక్కువ హెక్టార్లు ఎక్కువ మందికి చాలా తక్కువ భూమి పంపిణీ చేయబడినది తెలుసుకుంటారు.<br>• ఉత్పత్తి సాధనాల గూర్చి 120, 121 పేజీలలోని వివరణ ద్వారా అవగాహన చేసుకుంటారు.<br>• పెట్టుబడులలో భౌతిక పెట్టుబడి, నిర్వహణ పెట్టుబడుల గూర్చి చర్చిస్తారు.<br>• రాంపురంలోని వ్యవసాయేతర పనులైన పాడి పరిశ్రమ, చిన్నతరహా వస్తువుల తయారీని తమ గ్రామాలలోని పనులతో పోల్చుతారు. | • బహుళ పంటల సాగుకు సంబంధించిన ప్రశ్న పేజి 117 లోని టేబుల్ పూర్తిచేస్తారు.<br>• పేజి 118 లో క్యు.ఆర్.కోడ్ వీడియో చూడటం.<br>• పేజి 119 లోని టేబుల్ మరియు పై గ్రాఫ్‌ల సహాయంతో భూ పంపిణీ విధానాన్ని అర్థంచేసుకొనుట.<br>• పేజి 127 లోని ప్రశ్నలకు సమాధానాలను రాయడం. | • పేజి 122లోని రోజు వారీ కూలీ రేట్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నింపుట.<br>• క్రింది ప్రశ్నలకు జవాబులు తెలుసుకొనుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 13 | **10. ప్రపంచీకరణ**<br>• ప్రపంచీకరణ అనే భావనను అవగాహన చేసుకొందురు.<br>• ఎమ్.ఎన్.సి.లు అంటే ఏమిటో తెలుసుకుంటారు.<br>• దేశాల మధ్య ఉత్పత్తి అనుసంధానం ఎలా జరుగుతున్నదో గమనిస్తారు.<br>• ప్రపంచీకరణకు దోహదం చేసిన అంశాలను వివరిస్తారు.<br>• ప్రపంచ వాణిజ్య సంస్థ పాత్రను అంచనా వేస్తారు.<br>• భారతదేశంలో ప్రపంచీకరణ ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.<br>• ప్రపంచీకరణ వల్ల చిన్న ఉత్పత్తిదారులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తారు. చర్చిస్తారు.<br>• న్యాయమైన ప్రపంచీకరణకు ప్రభుత్వాలు తీసుకోవల్సిన చర్యలను అవగాహన చేసుకుంటారు.<br>• సరళీకృత ఆర్థిక విధానం గూర్చి తెలుసుకుంటారు. | Textbook<br>Pictures<br>Diksha Vedios<br>Youtube Gurudevo bhava.com | • పేజి 130 లోని పిక్చర్స్ క్యు.ఆర్.కోడ్ ద్వారా ప్రపంచీకరణ అనే భావనను విశదీకరిస్తారు.<br>• 3 రకాల అంతర్జాతీయ ఆర్థిక ప్రవాహాలను గూర్చి చర్చించుట.<br>• TATA Motars, Redmi, Coca Cola, Ford, Hero Honda లాంటి సంస్థలను ఉదహరిస్తూ MNC లను వివరించుట.<br>• Joint Ventures ద్వారా MNC లు దేశాల మధ్య ఉత్పత్తి అనుసంధానం చేస్తున్నాయని ఉదాహరణలతో వివరించుట. ఉదా: Maruthi Suzuki<br>• పేజి 136 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా సాంకేతిక పరిజ్ఞానం సరళీకృత ఆర్థిక విధానాలు ఏవిధంగా ప్రపంచీకరణకు దోహదం చేస్తున్నాయో వివరిస్తారు.<br>• భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచీకరణ వల్ల మిశ్రమ ఫలితాలు పొందటం గమనిస్తారు.<br>• వినియోగదారులకు తక్కువ ధరలకు నాణ్యమైన వస్తుసేవలు అందగా చిన్న ఉత్పత్తిదారులు వారి ఆర్థిక స్థితి దిగజారడం గమనిస్తారు.<br>• WTO, WB, IMF వంటి సంస్థలు అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా మిగిలిన దేశాలకు చేయూత అందించేలా చూడాల్సిన బాధ్యతను గుర్తించడం | • రోజువారీ కార్యకలాపాలలో వినియోగిస్తున్న విదేశీ వస్తుసేవల జాబితా తయారుచేయుట.<br>• పేజి 134లో ప్రశ్నలకు సమాధానాలను ఇంటర్నెట్ సహాయంతో తెలుసుకొనుట.<br>• పేజి 136 లోని వీడియో ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచీకరణను వేగవంతం చేసిందని అవగాహన పొందుతారు.<br>• SEZ ల వల్ల కలిగే లాభనష్టాలు మార్పులను తెలుసుకొనుట.<br>• పేజి 142 లోని క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా WB, IMF ల గూర్చి తెలుసుకొనుట. | • పేజి 122లోని రోజు వారీ కూలీ రేట్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నింపుట.<br>• క్రింది ప్రశ్నలకు జవాబులు తెలుసుకొనుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:13, 14 | **11. ఆహార భద్రత**<br>• ఆహార భద్రత అంటే ఏమిటో తెలుసుకోగల్గుతారు.<br>• ఆహార భద్రత ఎందుకు అవసరమో అవగాహన చేసుకుంటారు.<br>• ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం గురించి ఆలోచిస్తారు.<br>• ఆహార ధాన్యాల లభ్యతను తెలుసుకుంటారు.<br>• ఆహారధాన్యాలు అంటే ఏవో తెలుసుకుంటారు.<br>• ఆహార ధాన్యాల అందుబాటు స్థితిని అంచనా వేస్తారు.<br>• ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరును అంచనా వేస్తారు.<br>• బఫర్ నిల్వలు గురించి అవగాహన పొందుతారు.<br>• ప్రజల పోషకాహార స్థాయిలను అంచనా వేస్తారు. | Textbook<br>NCERT Textbooks<br>Graphs<br>Charts<br>BMI Indexs<br>Videos | • పేజి 147 లోని క్యు.ఆర్. కోడ్ వీడియో ఆధారంగా ఆహారధాన్యాల లభ్యతను తెలుసుకొనుట.<br>• పేజి 149 లోని బాక్స్ ఐటెమ్ ద్వారా ఆహారధాన్యాలు అంటే ఏమిటో వివరణ<br>• పేజి 150 లోని క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా ఆహారపు అందుబాటు కాలరీలు వినియోగంపై అవగాహన పెంచుట.<br>• పేజి 151, 152 లలో ప్రజాపంపిణీ వ్యవస్థ బఫర్ నిల్వలపై అవగాహన పెంచుట.<br>• వివిధ వర్గాలు – సర్వేల ఆధారంగా పేజి 153లో పోషకాహార స్థాయిలను పరిశీలించుట. | • పేజి 152లోని బార్‌గ్రాఫ్ పరిశీలించ ఖాళీలు పూరించుట<br>• బఫర్ నిల్వలు లేకుంటే పరిస్థితిని ఊహించుట.<br>• పేజి 155 లోని పట్టికను పూరించడం. | • పేజి 146, 147, 147 లోని అంశాలకు దీక్షాయాప్ ద్వారా నేర్చుకొనుట.<br>• రాష్ట్రాల వారీగా ప్రజా పంపిణీ వ్యవస్థ తీరును పరిశీలించి విశ్లేషించుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 17 | **12. సమానత సుస్థిర అభివృద్ధి**<br>• అభివృద్ధికి - సుస్థిర అభివృద్ధికి తేడాలను తెలుసుకొనుట<br>• అభివృద్ధిలో పర్యావరణ పాత్రపై అవగాహన కల్గించుట.<br>• పర్యావరణంపై ప్రజల హక్కుల గురించి అవగాహన పెంపొందించుట.<br>• సమానతతో కూడిన సుస్థిర అభివృద్ధి అంటే ఏమిటో అవగాహన కల్పించటం. | Textbook<br><br>Pictures from Google<br><br>Diksha App videos<br><br>Charts<br><br>Charts | • పేజి 159లోని క్యు.ఆర్.కోడ్ ద్వారా ఆర్థికాభివృద్ధి, సుస్థిర అభివృద్ధికి తేడాలు తెలుపుట.<br>• పేజి 161, 162 లోని పర్యావరణ వనరుల సరఫరా విధి శుద్ధి చేసే విధి అంటే గ్రహించుట.<br>• పేజి 165-167 వరకు ఉన్న సర్దార్ సరోహర్ ఆనకట్ట అంశం ద్వారా పర్యావరణంపై ప్రజల హక్కులను తెలుసుకొనుట.<br>• సుస్థిర అభివృద్ధి అంటే ఆర్థిక అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణ, భావితరాలకు కాలుష్యరహిత వనరులను అందించడం అని అవగాహన కల్పించుట. | • పేజి 159పేజీలోని గ్రాఫ్ ఆధారిత టాస్క్‌ని అవగాహన చేసుకొనుట.<br>• "సైలెంట్ స్ప్రింగ్" అంశం మరియు డి.డి.టి., ఎండోసల్ఫాన్ రసాయనాల పిచికారీ అంశం ద్వారా పర్యావరణానికి జరుగుతున్న హానిని ఊహించడం.<br>• సర్దార్ సరోవర్ ఆనకట్ట గిరిజన ప్రజల హక్కులను, పర్యావరణ హక్కులను ఎలా ప్రభావితం చేసిందో జలసింధి ప్రజల దృష్టిలో ఆలోచిస్తారు.<br>• సమాన, సుస్థిర అభివృద్ధికి తెలంగాణాలో జహీరాబాద్ డి.డి.ఎస్. సంస్థ, పి.డి.ఎస్. కార్యాచరణలను అర్థంచేసుకొనుట. | • అనేక పర్యావరణ ఉద్యమాల సమాచారాన్ని సేకరిస్తారు.<br><br>• చిప్కో ఉద్యమ నేపథ్యాన్ని అర్థం చేసుకొని సూచనలిచ్చుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 3 | **13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900 – 1950 భాగం – 1**<br>• 20వ శతాబ్ధపు పరిస్థితులను తెలుసుకొనుట.<br>• మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలకు కారణాలు, వాటి ఫలితాలను అవగాహన చేసుకొనుట.<br>• అధికార కేంద్రాలు, జాతీయతావాదం, రహస్య ఒప్పందాలు, సైనిక వాదం, సామ్యవాదం వంటి భావనలను అవగాహన చేసుకుంటారు.<br>• అంతర్జాతీయ సంస్థల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తిస్తారు.<br>**13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం** | Textbooks<br>Academy Books<br>Diksha Vedios<br>Google Images<br>Gurudevobhava.com<br>Flow Charts | • 20వ శతాబ్ధం తీవ్ర సంచనాల యుగం అని గ్రహించుట. తీవ్ర ఆర్థిక మాంద్యం సంభవించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమైనదని అవగాహన చేసుకొనుట.<br>• తీవ్రమైన జాతీయవాదం, ప్రపంచం 2 అధికార కేంద్రాలు (కేంద్రరాజ్యాల కూటమి, మిత్ర రాజ్యాల కూటమి)గా ఏర్పడ్డాయని తెలుసుకొనుట.<br>• ఈ కూటములు రహస్య ఒప్పందాలు, సైనిక వాదాలను ప్రోత్సహించాయని అవగాహన చేసుకుంటారు.<br>• ఫాసిజం, నాజీయిజం లాంటి తీవ్ర జాతీయవాద శక్తులు ప్రంపంచ యుద్ధాలకు కారణమయ్యాయని గ్రహిస్తారు.<br>• దీర్ఘకాలిక కారణాలతోపాటు, కొన్ని తక్షణ కారణాలు కూడా ప్రపంచ యుద్ధాలకు మూలకారణమయ్యాయని అవగాహన చేసుకుంటారు.<br>• రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం తీవ్రమైన ఫలితాల నేపథ్యంలో శాంతిస్థాపనకై కృషి జరిగిందని, అందు వలన నానాజాతి సమితి, ఐక్యరాజ్య సమితిల స్థాపన జరిగినదని తెలుసుకుంటారు. | • పేజి 117లోని పిక్చర్స్ ద్వారా 20వ శతాబ్ధపునాటి పరిస్థితులను అవగాహన చేసుకొనుట.<br>• పేజి 179 లోని ఫ్లోచార్ట్ ద్వారా నాటి ముఖ్య సంఘటనల క్రమాన్ని తెలుసుకొనుట.<br>• పేజి 181 లోని ప్రశ్నలను చేయుట ద్వారా పారిశ్రామికీకరణ ఆధునిక యుద్ధాలకు ఎలా దారితీసిందో తెలుసుకొనగల్గుట.<br>• పేజి 179 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా 2 ప్రపంచయుద్ధ కారణాలలోని పోలికలు, తేడాలు తెసులుసుకుంటారు.<br>• ప్రపంచ యుద్ధాల అనంతరం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థల గూర్చి, వాటిని లక్ష్యాల గూర్చి పేజి 186లో దీక్షాయాప్ వీడియో ద్వారా తెలుసుకుంటారు. | • ఫాసిజం, నాజీయిజం జాత్యహంకారానికి నిదర్శనమని నేడు ప్రపంచంలో అక్కడక్కడ జరుగుతున్న సంఘటనలతో పోల్చి చూస్తారు.<br>• పేజి 183లోని ప్రశ్నలకు సమాధానాలు ఆలోచిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 4 | **14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900 - 1950 భాగం - 2**<br>• రష్యాలోని సోషలిస్టు విప్లవం గురించి అవగాహన పొందుతారు.<br>• లెనిన్, స్టాలిన్ ప్రాభవం వారి సంస్కరణల గూర్చి తెలుసుకుంటారు.<br>• తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల ఎదురైన సమస్యలను చర్చిస్తారు.<br>• జర్మనీలో నాజీయిజం ప్రాబల్యం దాని పర్యవసానాలను తెలుసుకు,టారు.<br>• హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధానికి ఎలా కారకుడయ్యాడో అవగాహన చేసుకుంటారు.<br>• జర్మనీ ఓటమి, హిట్లర్ పతనం, అంతంతో ప్రపంచంలో నూతన శకం ఎలా ఆరంభం అయ్యిందో ఊహిస్తారు. | Textbooks<br>NCERT Books<br>Academy Textbooks<br>QR Code Videos by Diksha App.<br>Gurudevobhava.com<br>Historical Maps | • పేజి 187 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా రష్యా సోషలిస్ట్ విప్లవం జరిగిన క్రమాన్ని వివరించుట.<br>• లెనిన్, స్టాలిన్ ల కృషి వారి సంస్కరణలవల్ల కమ్యూనిజం, సామ్యవాదాల ఉన్నతి ఎలా జరిగిందో అర్థంచేసుకుంటారు.<br>• విప్లవ కాలంలో మహిళలు క్రియాశీల పాత్రను హర్షిస్తారు.<br>• తీవ్ర మాంద్యంలో దేశాల ఆర్థిక స్థితిగతులను నేటి కోవిడ్-19 వలన దేశ ఆర్థిక స్థితి వెనుకబడుట వంటి సంఘటనతో పోల్చి చర్చిస్తారు.<br>• నాజీయిజం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న యూదులు, జిప్సీలు, ఇతరుల పరిస్థితులను నేడు అక్కడక్కడ జరుగుతున్న అమెరికాలో వివక్షతో పోల్చి చర్చిస్తారు.<br>• దీనికి హిట్లర్ తీవ్ర జాతీయవాదం, భావోద్వేగాలు కారణమని గ్రహిస్తారు. | • పేజి 188 లోని క్రోనోలాజికల్ చార్ట్ (కాలక్రమ పట్టిక)ను గమనిస్తారు.<br>• పేజి 199 లోని ప్రశ్నలకు జవాబులు వ్రాయుట.<br>• పేజి 198లోని మ్యాప్‌ని అవగాహన చేసుకుంటారు.<br>• పేజి 200 లోని ప్రశ్నలకు జవాబులు వ్రాయగల్గుట. | • పేజి 190, 191, 192, 195 లలోని అంశాలను చదివి అర్థంచేసుకొనుట<br>• పేజి 194 లో ప్రశ్నలకు జవాబులు రాయుట.<br>• హిట్లర్ భావోద్వేగ ప్రసంగాలను వినుట. నాటి క్రమశిక్షణను చూసి నెరవేర్చుకొనుట ఆచరించుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 5 | **15. వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు**<br>• చైనా రెండు భిన్న దశలను అర్థం చేసుకుంటారు.<br>1. మంచు పాలన<br>2. ప్రాభవ ప్రాంతాలు<br>• సన్ యెట్ సెన్ ఆధ్వర్యంలో గణతంత్రం ఏర్పాటు – నాటి పరిస్థితులను తెలుసుకొంటారు.<br>• చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావం మావో జెడాంగ్ నాయకత్వంలో చైనా ప్రాభవం గూర్చి చర్చిస్తారు.<br>• భూ సంస్కరణలు, నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటుల గురించి తెలుసుకుంటారు.<br>• వియత్నాం – వలస పాలనకు వ్యతిరేకంగా ఫ్రెంచ్ ప్రభుత్వంతోనూ, అటు అమెరికాలోనూ పోరాడిన విధానాన్ని తెలుసుకుంటారు.<br>• వియత్నాం జాతీయతాభావం పెంచడంలో ఉపాధ్యాయుల పాత్రను ప్రశంశిస్తారు.<br>• నైజీరియా జాతీయవాద ఉద్యమ క్రమాన్ని తెలుసుకుంటారు.<br>• ఖండాంతర ఆఫ్రికా వాదంను అర్థంచేసుకుంటారు. | Textbooks<br>NCERT Books<br>Diksha vedios<br>Youtube vedios<br>Maps<br>Charts<br>Pictures<br>Youtube links<br>Telugu Academy Books | • చైనాలో మంచూ చక్రవర్తి పాలనకు, విదేశీయుల ప్రాభవ మండలాలకు వ్యతిరేకంగా సన్‌యెట్‌సెన్ గణతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని తెలుసుకుంటారు.<br>• సన్–మిన్–చూయి భూ సంస్కరణలు, పరిశ్రమలపై నియంత్రణ వంటి అంశాలను చర్చిస్తారు.<br>• మావో జెడాంగ్ నాయకత్వంలోని సి.సి.పి. ఆధ్వర్యంలో భూముల పునఃపంపిణీ, రైతాంగ సోవియట్ల ఏర్పాటు, సరళీకృత వివాహ చట్టాలు, లాంగ్‌మార్చ్ వంటి కార్యకలాపాలు జరిగాయని అవగాహన చేసుకుంటారు.<br>• వియత్నాం అటు ఫ్రెంచ్ వాళ్ళకు, ఇటు అమెరికాకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి చివరకు విముక్తి పొందిందని తెలుసుకుంటారు.<br>• హోచిమిన్ నేతృత్వంలో వియత్నామీయులు చివరకు గణతంత్రం ఏర్పాటుచేశారనే విషయాన్ని తెలుసుకుంటారు.<br>• అమెరికా ప్రయోగించిన నాపాలం, ఏజెంట్ ఆరెంజ్ భాస్వరం బాంబులతో విధ్వంసం అయిననూ వీరోచితంగా పోరాడి 1975 ఏప్రిల్ 30వ తేదీన వియత్నాం విముక్తి పొందింది.<br>• హౌసా పులాని, యొరుబా, ఈబో జాతులుగా తెగల నాయకత్వం ఉన్న నైజీరియా స్వాతంత్ర్యం పొందిన విధానాన్ని తెలుసుకుంటారు. | • పేజి 202 లోని మ్యాప్ ద్వారా ఇన్‌బాక్స్ ప్రశ్నలకు జవాబులు తెలుసుకొనుట.<br>• పేజి 205 క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా చైనాలోని పరిస్థితులు, సి.సి.పి. ఆవిర్భావం గూర్చి తెలుసుకుంటారు.<br>• పేజి 208 లోని మ్యాప్ రీడింగ్, క్యు.ఆర్. కోడ్ వీడియోని చూసి 209 లోని ఇంటెక్స్ట్ ప్రశ్నలకు జవాబులు రాయదురు.<br>• పేజి 213 లోని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయగల్గుట.<br>• అమెరికా – వియత్నాం యుద్ధ చిత్రాలు సేకరించి ఆల్బమ్‌ను తయారుచేస్తారు.<br>• ఖండాంతర ఆఫ్రికావాదం నైజీరియా జాతీయ విముక్తి ఉద్యమాల గూర్చి పేజి 215లోని క్యు.ఆర్. కోడ్ దీక్షా వీడియో ద్వారా తెలుసుకుంటారు. | • పేజి 207 లోని ప్రశ్నలకు జవాబులను యూట్యూబ్ వీడియోస్ ద్వారా తెలుసుకుంటారు.<br>• పేజి 215 లోని ప్రశ్నలకు జవాబులు ఇంటర్నెట్ సహాయంతో అన్వేషిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 5 | **16. భారతదేశ జాతీయోద్యమం - దేశవిభజన, స్వాతంత్ర్యం 1939-47**<br>• 1935 భారత ప్రభుత్వ చట్టం గురించి తెలుసుకుంటారు.<br>• ముస్లింలీగ్, హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్.ల ఏర్పాటు వాటి కార్యాచరణ గురించి అవగాహన చేసుకుంటారు.<br>• పాకిస్తాన్ తీర్మానం గురించి చర్చిస్తారు.<br>• 1946 - 48 లలోని ప్రజల తిరుగుబాటు, తెభాగా ఉద్యమం గూర్చి తెలుసుకుంటారు.<br>• విభజన అనంతర పరిమాణాలను చర్చిస్తారు.<br>• గాంధీజీ హత్యోదంతం తెలుసుకుంటారు.<br>• సంస్థానాల విలీనం జరిగిన తీరును తెలుసుకుంటారు. | Textbooks<br>Maps<br>Charts<br>Pictures<br>Diksha Videos<br>Youtube vedios<br>google images | • పేజి 218 లోని దీక్షా క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా 2వ ప్రపంచ యుద్ధం నాటి భారతదేశ పరిస్థితిని అర్థంచేసుకుంటారు.<br>• కొంత స్వయం ప్రతిపత్తి కల్పించే 1935 భారత ప్రభుత్వ చట్టం గూర్చి చర్చిస్తారు.<br>• 1906 ఏర్పడిన ముస్లింలీగ్, లక్ష్యాలు, హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్. వంటి సంస్థల లక్ష్యాలను తెలుసుకుంటారు.<br>• ముస్లింలు అధికంగా వున్న వాయువ్య ప్రావిన్సుకు ప్రత్యేక జాతీయ ప్రతిపత్తి ముస్లింలీగ్ ప్రవేశపెట్టిన పాకిస్థాన్ తీర్మానం గురించి తెలుసుకుంటారు.<br>• 1946 - 48 మధ్యకాలంలో జరిగిన రాయల్ నౌకాదళ తిరుగుబాటు, బెంగాల్‌లోని 'తెభాగా' ఉద్యమం, తెలంగాణాలోని రైతుల తిరుగుబాటు, ట్రావెన్‌కోర్ లోని పున్నప్రా-వాయలార్ సాయుధ పోరాటాలను తెలుసుకుంటారు. చర్చిస్తారు.<br>• 1946 ఆగష్టు 16 "ప్రత్యక్ష కార్యాచరణ దినం" రోజున జరిగిన అల్లర్లు, హింస తదనంతర చర్చల ఫలితంగా దేశ విభజన జరిగినదని గుర్తిస్తారు. ఆనాటి ప్రాతిపదికన జరిగిన విభజన కారణంగా మత ఘర్షణలు జరగడం వలసలు, ఖాందిశీకుల సమస్య, గాంధీ హత్య వరుసగా జరిగాయని తెలుసుకుంటారు.<br>• పటేల్ కృషి ఫలితంగా సంస్థానాలు విలీనమై ప్రస్తుత భారతావని ఏర్పడిందని గ్రహిస్తారు. | • పేజి 220 లోని ప్రశ్నకు సమాధానం తెలుసుకుని వ్యక్తపరుస్తారు.<br>• పేజి 224లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా సుభాష్ చంద్ర బోస్ సాహసోపేత కార్యాచరణను అర్థం చేసుకుంటారు.<br>• ప్రశ్నలకు సమాధానాలు వ్రాస్తారు.<br>• పేజి 227 లోని ప్రశ్నలకు జవాబులు వ్రాయుదురు.<br>• దేశ విభజన - గాంధీజీ పేజి 230 లో హత్యల మధ్య సంబంధాలను తెలుసుకుంటారు. | • గాంధీజీ - హిట్లర్‌కి రాసిన ఉత్తరం ముఖ్యోద్దేశం ఏమిటి?<br>• పేజి 218లోని ఇంటెక్స్ట్ ప్రశ్నలకు జవాబులు అన్వేషించి రాయుట.<br>• పేజి 226లోని క్యు.ఆర్.కోడ్ వీడియోని చూసి ముస్లింలీగ్ వైఖరిని తెలుసుకుంటారు.<br>• పేజి 230లో క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా సంస్థానాల విలీనం జరిగిన తీరును వీక్షిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 10 | **17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం**<br>• నేపాల్ రాజ్యాంగాన్ని అర్థం చేసుకునెదరు.<br>• జపాన్ రాజ్యాంగ ప్రవేశికను అర్థం చేసుకుంటారు.<br>• పై రెండు దేశాల రాజ్యాంగాలతో భారత రాజ్యాంగ నిర్మాణాన్ని పోల్చుతారు.<br>• పార్లమెంటరీ వ్యవస్థ, సమాఖ్య వ్యవస్థ గూర్చి అవగాహన పొందుతారు.<br>• రాజ్యాంగ చర్చలను తెలుసుకుంటారు.<br>• ప్రస్తుత రాజ్యాంగాన్ని అర్థంచేసుకుంటారు. | Textbook<br>Videos<br>Pictures<br>Youtube Videos<br>NCERT Books<br>Google Pictures and Videos | • రాజ్యాంగ ప్రవేశిక ఆదేశ రాజ్యాంగానికి ఆత్మవంటిదని తెలుసుకుంటారు.<br>• నేపాల్ రాజరిక పాలన నుండి 2007 ప్రజాస్వామ్య దేశంగా మారటాన్ని గమనిస్తారు.<br>• భారత రాజ్యాంగం రచనకు సుమారు 3 సంవత్సరాల కాలం పట్టింది. (2 సంవత్సరాల 11 నెలల 17 రోజులు) అనేక విభిన్న సంస్కృతులు, మతాలు, ప్రజలు ఉన్న ఈ దేశానికి రాజ్యాంగం రచించడం చాలా కష్టసాధ్యమైన పని అని తెలుసుకుంటారు.<br>• రాజ్యాంగ నిర్మాతల కృషిని అభినందిస్తారు.<br>• అనేక వాదోపవాదాలు, చర్చలు అనతంతరం ముసాయిదా రాజ్యాంగం ఆమోదించబడిందని గ్రహిస్తారు.<br>• ప్రస్తుతం భారతదేశంలోని రాజ్యాంగం పార్లమెంటరీ వ్యవస్థ, సమాఖ్య వ్యవస్థ లాంటి విశిష్ట లక్షణాల కలయిక అని గుర్తిస్తారు. | • పేజి.236లోని ప్రశ్నలకు జవాబులు వ్రాస్తారు. 237 పేజీలోని ఖాళీలను పూరిస్తారు.<br>• పేజి 238, 239 లోని బిట్స్‌ని పూరిస్తారు.<br>• పేజి.246లో బార్‌గ్రాఫ్‌ను పరిశీలిస్తారు. అదే పేజీలోని ప్రశ్నలకు జవాబులు రాయుదురు. | • పేజి 234 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించిన మరింత సమాచారం పొందుతారు.<br>• పేజి 239లోని దీక్షా వీడియో ద్వారా రాజ్యాంగ విశిష్ట లక్షణాలను తెలుసుకుంటారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:10, 11 | **18. స్వతంత్ర భారతదేశం 1947–77**<br>• మొదటి సార్వత్రిక ఎన్నికల జరిగిన తీరును తెలుసుకుంటారు.<br>• మొదటి ముప్పై సంవత్సరాలు ఏక పార్టీ ఆధిపత్యం కొనసాగడం గమనిస్తారు.<br>• రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ ఏ విధంగా జరిగిందో అవగాహన పరచుకుంటారు.<br>• ప్రాంతీయ పార్టీలు హిందీ వ్యతిరేక ఉద్యమం లాంటి అంవాలను అర్థం చేసుకుంటారు.<br>• జమ్ము – కాశ్మీర్ అంశం, బంగ్లాదేశ్ యుద్ధం, అత్యవసర పరిస్థితులను అర్థంచేసుకుంటారు. | Textbook<br>N C E R T Text Books<br>Google Pictures and Videos<br>Pictures<br>Diksha Videos<br>Youtube Videos<br>Old Maps | • నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న స్వతంత్ర భారతావనిలో తొలి సార్వత్రిక ఎన్నికల నిర్వహణ చాలా క్లిష్టమైన ప్రక్రియ అయినప్పటికీ విజయవంతంగా పూర్తిచేశారని గ్రహిస్తారు.<br>• దాదాపు మొదటి 30 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగినప్పటికీ తర్వాత కాలంలో బహుళ పార్టీల ఆగమనంతో ప్రజాస్వామ్యం నిలదొక్కుకున్నదని తెలుసుకుంటారు.<br>• భాషా ప్రాతిపదికగా రాష్ట్రాలను పునర్విభజిస్తే దేశ విభజన నాటి పరిస్థితులు తిరిగి ఎదురౌతాయేమోనన్న సందేహాన్ని నివృత్తి చేస్తూ రాష్ట్రాల పునఃవిభజన విజయవంతమైనది తెలుసుకుంటారు. | • పేజి 251 లోని పై చార్ట్ ద్వారా 1952, 62 ఎన్నికల ఫలితాలను విశ్లేషించుట.<br>• పేజి 252 మ్యాప్ ద్వారా రాష్ట్రాల పునర్విభజనను అవగాహన చేసుకొనుట<br>• పేజి253లోని క్యు.ఆర్.కోడ్ వీడియోల సహాయంతో ఇంటెక్ట్స్ ప్రశ్నలకు సమాధానలను అన్వేషించుట. | • పేజి 249, 250 లోని క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా తొలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మరింత సమాచార సేకరణ<br>• తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన విధానాన్ని పరిస్థితులను ఎక్స్‌ప్లోర్ చేయుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | Atlas | • అనేక ప్రాంతీయ పార్టీలు ఏర్పడటం అవి తమ ఉనికిని చాటుకోవడం, డి.ఎమ్.కె. పార్టీ హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని నడిపి తమ భాషా సంస్కృతులను నిలబెట్టుకోవడం ప్రజాస్వామిక విజయంగా తెలుపుట | • పేజి 256 క్యు.ఆర్.కోడ్ ద్వారా హిందీ వ్యతిరేక ఉద్యమం గూర్చి తెలుసుకొనుట ఇంటెక్స్ట్ ప్రశ్నలకు సమాధానాలు రాయుట. | • ఆర్టికల్ 370 రద్దు నాడు – నేడు జమ్ముకాశ్మీర్ పూర్తిగా భారత్‌లో విలీనమైన విధానాన్ని ఎక్స్‌ప్లోర్ చేయుట. |
| | | New Maps | • జమ్ము కాశ్మీర్ విలీనం సమస్య బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం ఈ 2 అంశాల వల్ల పాకిస్తాన్, భారత్‌ల మధ్య దీర్ఘకాలిక శతృత్వం పెరగడాన్ని అవగాహన చేసుకుంటారు. | • పేజి 259 క్యు.ఆర్.కోడ్ ద్వారా బంగ్లాదేశ్ యుద్ధానికి సంబంధించిన సమాచారం సేకరణ | |
| | | | • 1970 వ దశకంలో జరిగిన రాజకీయ పరిస్థితుల వల్ల అత్యవసర స్థితి విధించారనే విషయాన్ని, తర్వాత సంవత్సరంలో 42వ రాజ్యాంగ సవరణ జరిగిందని దాని ఉద్దేశాలను తెలుసుకుంటారు. | • పేజి 261 క్యు.ఆర్.కోడ్ ద్వారా అత్యవసర స్థితి సమగ్ర విషయ సేకరణ చేయుట. | |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం 11, 12 | **19. రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977-200**<br>• అత్యవసరస్థితి ముగింపు 1977 ఎన్నికల గూర్చి తెలుసుకుంటారు.<br>• వివిధ రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, అసోం, పంజాబ్)లలో జరిగిన రాజకీయ పరిణామాలు అవగాహన చేసుకుంటారు.<br>• రాజీవ్‌గాంధీ గారి సంస్కరణలు సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు గురించి తెలుసుకుంటారు.<br>• పశ్చిమ బెంగాల్‌లోని భూ సంస్కరణలు, సరళీకృత ఆర్థిక విధానాలను అర్థంచేసుకుంటారు. | Textbook<br>N C E R T Text Books<br>Pictures<br>QR code Videos<br>Charts<br>Pie & Bar Graphs | • అత్యవసర స్థితి అనంతరం 1977లో జనతా పార్టీ అధికారంలోకి రావడం. మొదటిసారి కాంగ్రెస్‌పార్టీ ఓటమి పాలవడానికి కారణాలను తెలుసుకొనుట.<br>• ఆంధ్రప్రదేశ్‌లో టి.డి.పి. పార్టీ ఆవిర్భావానికి కారణాలు, అసోం ఉద్యమం గూర్చి అచటి ప్రజల రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక కోణాలు, ఆకాంక్షలను అర్థంచేసుకొనుట.<br>• పంజాబ్ స్వయం ప్రతిపత్తి కోరుతూ చేసిన ఉద్యమం, ఆపరేషన్ బ్లూస్టార్‌ల గూర్చి తెలుసుకుంటారు.<br>• రాజీవ్‌గాంధీ రాజకీయ ప్రవేశం, పంజాబ్, అసోంలతో పాటు శ్రీలంకలో శాంతి ప్రక్రియలు కొరకై ఆయన కృషి, ఆర్థికాభివృద్ధికై ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలను తెలుసుకుంటారు.<br>• పశ్చిమ బెంగాల్‌లోని ఆపరేషన్ బర్గా గురించి, ఏక పార్టీ మెజారిటీలేని సందర్భాలలో ఏర్పాటు అయిన సంకీర్ణ | • పేజి 264 లోని కాలక్రమ పట్టికను అర్థంచేసుకొనుట.<br>• పేజి 266 లోని బాక్స్ ఐటెమ్స్‌ని చదివి ప్రత్యక్ష రాజకీయ పార్టీలు 257 పేజిని చదివి ఆర్టికల్ 356 గూర్చి తెలుసుకొనుట<br>• పేజి 272 లోని కృత్యాన్ని చేస్తారు.<br>• పేజి 273 లోని ప్రశ్నలకు జవాబులు రాయుట.<br>• పేజి 277లోని ప్రశ్నలు మరియు క్రింది టేబుల్ కృత్యం చేయుట. | • వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీల ఆవిర్భావాలు ఎందుకు జరిగాయో ఇంటర్నెట్ సహాయంతో శోధిస్తారు.<br>• క్యు.ఆర్.కోడ్ 279 పేజి లోని వీడియో ద్వారా 1990 ల నాటి ఆర్థిక పరిస్థితులను అంచనా |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:14, 15 | **20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం**<br>• ఐక్యరాజ్యసమితి స్థాపన లక్ష్యాలు, కృషి గురించి తెలుసుకుంటారు.<br>• సైనిక ఒప్పందాలు, ఆయుధ అంతరిక్ష పోటీలు గూర్చి తెలుసుకుంటారు.<br>• భారతదేశం, ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలను గూర్చి తెలుసుకుంటారు.<br>• అలీనోద్యమం గూర్చి తెలుసుకుంటారు. | Textbook<br>N C E R T Text Books<br>Pictures<br>QR code Videos<br>PPTs<br>Pie & Bar Graphs | • రెండవ ప్రపంచ యుద్ధానంతరం శాంతి స్థాపనకై ఐక్యరాజ్యసమితి ఏర్పడిందని, దాని లక్ష్యాలు శాశ్వత శాంతి, మానవ అభివృద్ధి యుద్ధ నివారణలను యు.ఎన్.ఒ. అంగాలు, వాటి విధుల గూర్చి తెలుసుకుంటారు.<br>• యు.ఎస్.ఎ., యు.ఎస్.ఎస్.ఆర్.ల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం గూర్చి తెలుసుకుంటారు. ప్రచ్ఛన్న యుద్ధంలో భాగంగానే ఆయుధ, అంతరిక్షపోటీ ఏర్పడ్డాయని తెలుసుకుంటారు.<br>• భారతదేశానికి చైనాతోనూ, భారత్ పాకిస్తాన్ సంబంధాలు, భారత్ బంగ్లాదేశ్, భారత్ శ్రీలంకల సంబంధాలను అవగాహన చేసుకుంటారు.<br>• 1950 వ దశకంలో నూతనంగా స్వాతంత్ర్యం సాధించిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సహకారానికై ఏర్పడ్డ అలీనోద్యమం ఎన్.ఎ.ఎమ్. గూర్చి, దాని ఉద్దేశాలు, సాధించిన విజయాలు చర్చించుట | • పేజి 284 లో గ్రాఫ్‌ని అర్థం చేసుకొనుట.<br>• పేజి 286లోని మ్యాప్ రీడింగ్<br>• పేజి 287లో క్యు.ఆర్.కోడ్ ద్వారా ప్రచ్ఛన్న యుద్ధంపై అవగాహన పెంచుకొనుట.<br>• పేజి 294 లోని కృత్యంను చేయుట. పేజి 295 నుండి 297 లలోని దీక్షా వీడియోల ద్వారా బంగ్లాదేశ్, శ్రీలంకతో భారత్ సంబంధాల విశ్లేషణ.<br>• పేజి 289లో ప్రశ్నలకు జవాబులు రాయుట. | • భారత్ – చైనా భారత్ – పాకిస్తాన్‌ల ప్రస్తుత సంబంధాలను ఇంటర్నెట్ సహాయంతో అన్వేషించుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:15,16 | **21. సమకాలీన సామాజిక ఉద్యమాలు**<br>• 20వ శతాబ్దం నుండి జరిగిన కొన్ని సామాజిక ఉద్యమాలను గురించి తెలుసుకుంటారు.<br>• అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమం.<br>• అణువ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు.<br>• యూరప్‌లో గ్రీన్‌పీస్ ఉద్యమం<br>• భోపాల్ గ్యాస్ దుర్ఘటన<br>• నర్మదా బచావో ఆందోళన్<br>• సైలెంట్ వ్యాలీ ఉద్యమం<br>• సారా వ్యతిరేక ఉద్యమం<br>• మైరాపైబీ ఉద్యమం లాంటి సామాజిక, పర్యావరణ ఉద్యమాలు గురించిన వివరాలను తెలుసుకుంటారు. సందర్భానుసారం చర్చిస్తారు. | Textbook<br>Academy Books<br>Youtube Vedios<br>Diksha QR Code Vid-eos<br>Google pic-tures | • 20వ శతాబ్దంలో ప్రపంచ యుద్ధాలతో పాటు అనేక సామాజిక, పర్యావరయ ఉద్యమాలు జరిగాయనే విషయాన్ని పిక్చర్స్‌ని ఉపయోగించి తెలియ జేయుట.<br>• "నాకొక కల వుంది" అంటూ ప్రఖ్యాత ఉపన్యాసం ఇచ్చి అమెరికాలో నల్ల జాతీయుల హక్కుల గురించి పోరాడిన మార్టిన్ లూథర్ కింగ్ గురించి తెలుసుకుంటారు.<br>• జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిగిన మానవ హక్కుల ఉద్యమ తీరును ప్రశంసిస్తారు. ఇటువంటి ఉద్యమమే యు.ఎస్.ఎస్.ఆర్. లోనో జరిగినదని తెలుసుకుంటారు.<br>• పేజి 300, 302 ల ద్వారా వియత్నాం యుద్ధంలో అమెరికాకి వ్యతిరేకంగానూ, ఆయుధ పోటీలో ప్రధాన దేశాలైన అమెరికా, రష్యాలకు వ్యతిరేకంగా ఒత్తిడి తీవ్రమై SALT, START వంటి ఆయుధ తగ్గింపు ఒప్పందాలు జరిగాయని గ్రహిస్తారు. | • పేజి 299లో క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా ఆనాటి అమెరికా మానవ హక్కుల ఉద్యమం తీరుతెన్నులను గమనిస్తారు.<br>• మార్టిన్ లూథర్‌కింగ్ జూ. గారి పాత్రను, ఆయన ఉపన్యాసంతో ఉత్తేజితులౌతారు.<br>• యు.ఎస్.ఎస్.ఆర్ విచ్ఛిన్నం, యు.ఎస్.ఎస్.ఆర్ లోని చెర్నోబిల్ అణు ప్రమాదంపై వ్యాసం రాయుట. | • క్యు.ఆర్.కోడ్ పేజి ద్వారా యు.ఎస్.ఎస్.ఆర్. మానవ హక్కుల ఉద్యమాన్ని తెలుసుకుంటారు.<br>• పేజి 303 లోని ప్రశ్నలకు జవాబులు అన్వేషించుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | | • అలస్కా సముద్రగర్భంలో అమెరికా చేపట్టిన అణుపరీక్షలకు వ్యతిరేకంగా 1971లో గ్రీన్‌పీస్ ఉద్యమం జరిగిన తీరు, ఈ ఉద్యమ లక్ష్యాలను వివరించు.<br>• అట్లే భారతదేశంలో జరిగిన భోపాల్ గ్యాస్ దుర్ఘటన, నర్మదా బచావో ఆందోళన్, సైలెంట్ వ్యాలీ ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం మీరాపైబీ ఉద్యమాలను వాటి లక్ష్యాలను, ఫలితాలను గూర్చి చర్చిస్తారు. | • http://www.greenpeace.org ను చూసి చర్చలు, విమర్శలు చేయుట.<br>• పేజి 304 - 311లలోని క్యు.ఆర్.కోడ్ వీడియోల ద్వారా మరింత సమాచారాన్ని గ్రహించుట. | • http://www.cseindia.org ను చూసి పర్యావరణ సమస్యల గురించి మరింత సమాచార సేకరణ. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:16 | **22. పౌరులు, ప్రభుత్వాలు**<br>• సమాచారం అనే భావనకి నిర్వచనం తెలుసుకుంటారు.<br>• సమాచార హక్కు చట్టం వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకుంటారు.<br>• సమాచార హక్కు చట్టం ద్వారా ఏ ఏ అంశాలను తెలుసుకోవచ్చునో అవగాహన చేసుకుంటారు.<br>• లోక్ అదాలత్ అంటే ఏమిటి దానిని ఎవరు ఆశ్రయించవచ్చునో తెలుసుకుంటారు.<br>• న్యాయసేవా ప్రాధికార సంస్థ ఏర్పాటు, దాని ఉద్దేశ్యాలను తెలుసుకొంటారు.<br>• లోక్ అదాలత్‌ల కలిగే ప్రయోజనాలని తెలుసుకుంటారు. వివరిస్తారు. | Textbook<br><br>Diksha QR Code Videos<br><br>సమాచార హక్కు చట్టం ప్రతులు<br><br>Charts<br><br>Pictures | • శ్వేత అనే పాత్ర ద్వారా సమాచార చట్టం గురించి పరిచయం చేయుట.<br>• పేజి 314 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా సమాచారం అంటే ఏమిటో వివరించుట.<br>• పేజి 318 లోని అంశం ద్వారా ఏ ఏ సమాచారాన్ని వెల్లడించాలి, ఏ ఏ అంశాలకు మినహాయింపులు ఉన్నాయో స్పష్టపరుచుట.<br>• న్యాయ ప్రాధికారిక సంస్థలను ఎందుకు ఏర్పాటు చేశారో క్యు.ఆర్.కోడ్ పేజి 320 ద్వారా తెలియజేయుట.<br>• గ్రామాలలోని రచ్చబండ తగాదాలు పరిష్కారం, లోక్ అదాలత్‌ల తీర్పుల గురించి చర్చిస్తారు. లోక్అదాలత్‌ల వలన కలిగే ప్రయోజనాలని అవగాహన చేసుకొనుట.<br>• న్యాయసేవల సంస్థ ద్వారా ఎవరు ప్రయోజనం పొందుతారో తెలుసుకొంటారు. దానిని అవసరమైన సందర్భంలో వినియోగిస్తారు. | • పేజి 316 లోని ఇంటెక్స్ట్ ప్రశ్నలకు సొంత మాటలలో వ్యక్తపరుస్తారు.<br>• పేజి 317 లోని బాక్స్ ఐటెమ్ ద్వారా సమాచార హక్కు చట్టం 2005 వెల్లడి చెయ్యాల్సిన అంశాలను తెలుసుకుంటారు.<br>• సమాచార హక్కు చట్టంను ఎలా వినియోగించుకోవాలో చెప్పగలుగుతారు. న్యాయ ప్రాధికారిక సంస్థలకు సంబంధించిన పేజి 320 లో ఇంటెక్స్ట్ ప్రశ్నలకు జవాబులు తెలియజేయుట రాయగల్గుట.<br>• పేజి 323 లోని క్యు. ఆర్.కోడ్ వీడియో ద్వారా లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకొనుట అవగాహన పెంచుకొనుట. | |